# సిపిఆర్‌తో ప్రాణాపాయం నుంచి రక్షణ



**ఆగిన గుండెకు మళ్లీ ఊపిరి పోసే అవకాశం**

**కళ్లముందు కుప్పకూలితే చూస్తూ ఉండొద్దు**

**ఇటీవల వరుసన ఘటనలతో సిపిఆర్ చికిత్సపై చర్చ**

**అవగాహన అవసరం అంటున్న వైద్యులు**

హైదరాబాద్, మార్చి 1,ప్రభాతవార్త: ఇటీవల బంజారాహిల్స్‌లో ఓవ్యక్తి విద్యుత్‌ఘాతానికి గురై ఆపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గుర్తించిన ట్రాఫిక్ పోలీస్ సిపిఆర్ చేసి అతన్ని ఆస్పత్రికి తరలించారు. అలాగే కొద్దిరోజుల క్రితం టి20మ్యాచ్ టికెట్ల కోసం జరిగిన తోపులాటలో జింఖానా మైదానంలో ఒక మహిళా స్పృహ తప్పి పడిపోగా అక్కడే విధులు నిర్వహిస్నున్న మహిళా కానిస్టే బుల్ సిపిఆర్ అందించింది. ఈ ఘటన సెప్టెంబర్‌లో చోటు చేసుకుంది. ఇలా అక్కడక్కడ సిపిఆర్ చేస్తుండటంతో ఇటీవల ఈపదానికి ప్రాచుర్యం లభించింది. కానీ ఎలా చేయాలన్నది అవగాహన లేదు. దేశంలో 98శాతం మందికి సిపిఆర్‌పై అవగాహన లేదని చెబుతారు. వైద్య, అత్యవసర సిబ్బంది విధి అంటూ పొరబడుతుంటారు. గుండె వైద్యులు మాత్రం సిపిఆర్ ప్రతి ఒక్కరూ తెలిసి ఉండాల్సిన నైపుణ్యం అంటారు. ఇంట్లో ఆత్మీయులే ఆపస్మారక స్థితికి చేరితే ఆంబులెన్స్ లేదా ఆస్పత్రికి చేరుకునే వరకు ప్రాణం నిలబెట్టేంది ఇందేంటారు నిపుణులు. ఇటీవల కాలంలంఓ కూర్చున్న చోటే కుప్పకూలడం,వేదికపై మాట్లాడుతూ, డాన్స్ చేస్తూ, జిమ్‌లో వ్యాయామం చేస్తూ, ఇలా ఆకస్మాత్తుగా మరణిస్తున్న ఘటనలు చాలానే చూశాం. వీరికి తక్షణం నాణ్యమైన సిపిఆర్ అందిస్తే కొంత మేరకైనా ప్రాణం నిలిపే అవకాశముందని వైద్యులు చెబుతున్నారు. ఎయిమ్స్ వంటి సంస్థలు దేశంలో సిపిఆర్‌పై విస్త్రతమైన అవగాహన, శిక్షణ ఇప్పించాలని ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే పలు సంఘాల ఆధ్వర్యంలో శిక్షణసైతం ఇస్తున్నారు.

**ఇలాంటి ప్రయత్నాలు ప్రయోజనకరం..** గతంలో సంస్కార్ ప్లాన్ ఆధ్వర్యంలో కొనసాగిన పాఠశాలల్లో చిన్నారి డాక్టర్లు నే అవిధానం కొనసాగించేవారు. 6-10 తరగతుల్లో ఒకొక్కరిని ఎంపిక చేసి వారికి ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించేవారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఆరోగ్యకమిటీలు ఏర్పాటు చేసి ఒకరిని చిన్నారి డాక్టర్‌గా పిలిచేవారు. తోటి విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత, అనారోగ్యానికి గురైతే ఉపాధ్యాయులుకు సమాచారం ఇచ్చే బాధ్యతలు చూసేవారు. ఈవిధానంపై ఇప్పుడు బడుల్లో లేదు. వీటిని పునరుద్ధరించి వారికి ప్రథమ, అత్యవసర చికిత్సపై అవగాహన ఏర్పరిస్తే సమాజంలో చిన్నారి డాక్టర్లను పంపినట్లే.. 2019లో కేరళలో సిపిఆర్ ప్రాధాన్యం గుర్తించిన ఏకకాలంలో 35వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. పాఠశాలల్లో ఇంకా నేర్పిస్తున్నారని చెబుతారు.

**ఇలా చేయాలి..** గుండెపోటు, ప్రమాదం, విషాహారం, పాముకాటు, నీట మునిగిన సమయంలో ఒక వ్యక్తి ఆపస్మారక స్థితిలో లేదా ఉలుకు పలుకు లేకుండా ఉండి ఉంటారు. వీరిని ప్రాథమికంగా స్పృహ్ కోల్పోయిన వ్యక్తులేనని గుర్తించడాని మొదట వారి దగ్గరకు వెళ్లి భుజంపై తట్టి చెవిదగ్గర గట్టిగా అరచి లేఆపలి. స్పందన కొరవడితే వెంటనే సిపిఆర్ ప్రక్రియలోకి దిగాలి. 1. వ్యక్తి స్పృహలేదని నిర్ధారించుకున్న తర్వాత మొటట అత్యవసర సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలి. 2. తదుపరి ముక్కు వద్ద శ్వాస, చేతి నాడి పరీక్షించాలి. ఒకచేతిపై మరో చేతిని పెట్టి వేళ్లతో బిగించుకోవాలి. 3.వ్యక్తిని సమత లంగా పడుకోబెట్టి తలపైకి ఎత్తాలి. 4అలా రెండు చేతులను కలిపి అరచేతి భాగం స్పృహ లేని వ్యక్తి ఛాతీ మధ్య భాగంలో పెట్టి 30సార్లు నొక్కాలి. మధ్యలో నోటిద్వారా కృత్రిమ శ్వాస అందించాలి.



హైదరాబాద్ వార్త

# వ్యాపారమయంగా మారిన విద్యా వ్యవస్థ

**ప్రాణాలకన్నా ఫలితాలే మిన్న అనట్లు వ్యవహరిస్తున్న కార్పోరేట్ విద్యాలయాలు**

**ఒత్తిడిని తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులు**

**కార్పోరేట్ విద్యాలయాలకు కళ్లెం వేయడంలో విఫలమవుతున్న సర్కారు**

నార్సింగి, మార్చి 1 ప్రభాతవార్త : సదువులతో పాటు సద్బుద్దులు నేర్పించి సమాజంలో సగౌరవంగా బతికేలా విద్యార్థులను తీర్చి దిద్దాల్సిన కొన్ని ప్రైవేటు విద్యాలయాలు ర్యాంకులు, మార్కులే లక్ష్యంగా విద్యార్థులను వేధించడం వలన తరుచూ తల్లిదండ్రులకు కడుపు కోతను తెచ్చి పెడు తుంది. యాజమాన్యాల టార్చర్ వల్ల గతంలో అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వాలు ప్రైవేటు కళాశాలల వికృత చేష్టలకు కళ్లెం వేయకపోవడంతో తామాడిందే ఆట... పాడిందే పాట... అన్న చందంగా తయారైందని విద్యావంతులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రుల తమ బిడ్డలు చక్కగా చదువుకొని జీవితంలో వృద్ధిలోకి రావాలని అనేక వ్యయ,ప్రయాసాలకు ఓర్చి ఏటా లక్షల రూయాలు ప్రైవేటు కళాశాలలకు కడుతున్నారు. కానీ విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడే విద్యను కాకుండా బట్టీ చదువులు, పుస్తకాల పురుగుల్లా విద్యార్థులను మారుస్తుండడం, తక్కువ మార్కులు వస్తే పదే పదే నీవు పనికి రావని కించ పర్చడం, మార్కుల జాబితాను బోర్డులపై పెట్టి అవమానించడం వలన విద్యార్థులు ఆత్మన్యూనతలకు గురవుతున్నారు. మార్కులు తక్కువగా వచ్చిన విద్యార్థులపై భౌతిక దాడులకు పాల్పడిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. ఇటు కళాశాలలో ఉపాధ్యాయులకు, అటు తల్లిదండ్రులకు తమ బాధలు చెప్పుకోలేక విద్యార్థులు మానసికంగా చితికిపోయి ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. పోటీ చదువుల వేటలో విద్యా వ్యవస్థ వ్యాపారమయంగా మారిపోయిందని, విద్యార్థులను భావి భారత పౌరుల్లా కాకుండా, ర్యాంకులు సాధించిపెట్టే మర మనుషుల్లా కార్పోరేట్ యాజమాన్యాలు భావిస్తుండడం దారుణమైన విషయం. ఇలాంటి దుర్ఘటనలకు కళ్లెం వేయాల్సిన ప్రభుత్వాలు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం వలన కార్పోరేట్ విద్యారంగం మరింత చెలరేగిపోతుంది. మెరుగైన విద్యా వ్యవస్థ కోసం ఎన్ని జీవోలు తీసుకు వస్తున్నా ఇలాంటి దుర్ఘటనలకు కారకులవుతున్న వారిపై కఠినంగా వ్యవహరించలేకపోతుండడం ప్రభుత్వాల వైఫల్యం అన్న భావన విద్యార్థుల తల్లిదండ్రులలో కలుగుతుంది. ఇప్పటికైనా సర్కారు పెద్దలు స్పందించి ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరుగకుండా ఉండేలా సమర్థులైన న్యాయ కోవిదులతో పదునైన చట్టాలను విద్యా విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎమ్మెల్యే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : మంత్రి తలసాని



కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ,ఎమ్మెల్యే కాలేర్ వెంకటేశ్, తలసాని సాయికిరణ్ యాదవ్, టీ.ఎన్.తదితరులు

కంటోన్మెంట్, మార్చి 1 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గానికి 5 పర్యాయాలు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి అనేక సేవలు అందించిన దివంగత సాయన్న ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడువాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలససాని శ్రీనివాస్ యాదవ్, హోంమంత్రి మహమూద్ అలీలు తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ ఇంపిరియల్ గార్డెన్‌లో నిర్వహించిన దివంగత ఎమ్మెల్యే సాయన్న సంతాప సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి సాయన్న చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావ్, ముఠా గోపాల్, కాలేర్ వెంకటేశ్, రసమయి బాలక్రిష్ణ, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జల నాగేశ్, మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ హరిక ఆనంద్, మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపనప్రతాప్, జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాథం, ప్రభాకర్, నళిని కిరణ్, శ్యామ్, బిఆర్ఎస్ నేతలు సంతోష్ యాదవ్, సదానంద్‌గౌడ్, సి.క్రిష్ణయాదవ్, గొల్లకిట్టు, పనస సంతోష్, ముప్పిడి మధకర్, నాగినేని సరిత పాల్గొన్నారు.

**సాయన్నకు నివాళులర్పిస్తున్న శ్రీగణేష్**

కంటోన్మెంట్ నియోజకవర్గానికి 5 సార్లు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గం ప్రజలకు చేససిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని బిఆర్ఎస్ నేత,ఎస్.జి.ఎఫ్. పొందర్ చైర్మన్‌ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బుధవారం కంటోన్మెంట్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సాయన్న సంతాప సభలో ఆయన పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సాయన్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయన్న కుతుర్లు నివేదిత, లాస్య నందిత, బిఆర్ఎస్ నాయకులు నాగినేని సరిత, సంతోష్ పాల్గొన్నారు.

### కేఎంసి విద్యార్థినీ దారావత్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి : ఎబివిపి డిమాండ్

చార్మినార్,మార్చి 1 ప్రభాతవార్త : కేఎంసి విద్యార్థినీ ధారావత్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని ఎబివిపి కోఠీ జిల్లా కన్వీనర్ సభావట్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబానికి న్యాయం జరగాలని,దోషికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిటీ కళాశాల విద్యార్థులు పాతబస్తీలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్యాణ్,నగర కార్యదర్శి నితిన్,కళాశాల అధ్యక్షులు దిలీప్‌లు మాట్లాడుతూ దారావత్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని,కళాశాల అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినిధులు సాజన్,శ్రీ కాంత్,విద్యార్థి నాయకులు ప్రియ విగ్నేష్,శిరీస్,శివ,అభి, ఉదయ్,విష్ణు,ప్రతాప్,రాహుల్,రితికేష్,అఖిలేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ట్రాఫిక్‌పై అవగాహన పెంపోందించుకోవాలి

**అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి.శంకర్‌రాజు సూచన**



విద్యార్థులకు రోడ్డు భద్రత ట్రాఫీక్‌పై అవగాహన కలిగిస్తున్న జి.శంకర్‌రాజు

సైఫాబాద్, మార్చి 1 ప్రభాతవార్త: విద్యార్థి దశ నుంచే పిల్లలు రోడ్డు భద్రతా ట్రాఫీక్‌పై పూర్తి అవగాహనను పెంపొందించుకోవాలని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫీక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ జి.శంకర్ రాజు సూచించారు. రోడ్డు భద్రత ట్రాఫీక్ నియమ నిబంధనలను పాటిస్తూ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని, అలాగే ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నారాయణగుడలోని కేశవ మెమోరియల్ హైస్కూల్‌లో బుధవారం నారాయణగూడ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత ట్రాఫీక్‌పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్‌కు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.శంకర్‌రాజు రోడ్డు భద్రత ట్రాఫీక్ అవగాహన కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మైనర్ డ్రైవింగ్, స్టాప్ లైన్, రాంగ్‌రూట్, ట్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, జీబ్రా క్రాసింగ్ తదితర విషయాలపై సమగ్రంగా వివరించడం జరిగింది. నేడు సమాజంలో జరుగుతున్న మోసాలు, నేరాలు, ఘోరాల గురించి ఆయన విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. చిన్నతనం నుంచి క్రమశిక్షణ, ఏకాగ్రత కలిగియుండాలని, సమయం వృదా కాకుండా చూసుకోవాలని విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట టిటిఐ స్టాప్ ఎన్.వెంకటప్రసాద్, నరసింహులు, నారాయణగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ షఫీ, ఎఎస్ఐ సుబ్బారావు, అకాడమిక్ డైరెక్టర్ డా.జె.నాగేశ్వర్‌రావు, హెడ్ మాస్టర్ జి.సత్యనారాయణరెడ్డి, ప్రకాష్, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వీధి కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్‌పిసిఎ సభ్యులు సాయిశ్రీ

దుండిగల్, మార్చి 1 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహాదూర్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో వీధి కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండటంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని వీధి కుక్కల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా బ్లూక్రాస్ సొసైటీతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. పిల్లలు వీధి కుక్కలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్‌పిసిఏ సభ్యులు సాయిశ్రీ మాట్లాడుతూ వీధి కుక్కల పట్ల ఎలా నడుచుకోవాలి, ఒకవేళ కుక్క కాటు గురైతే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను సువివరంగా తెలియజేశారు. వేసవి కాలంలో కుక్కలు డిహైడ్రేషన్ వలన వింతగా ప్రవర్తిస్తాయని, వాటికి కావాల్సిన తాగునీరు, ఆహారం పిల్లలు తిరగని ప్రదేశాలలో ఏర్పాటు చేయడం వలన అవి మన జోలికి రాకుండా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సూచించారు. పిల్లలు ఆకాతాయి తనంతో కుక్కల జోలికి అసలు వెళ్ళకూడదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈవిషయమై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు సుజాతవెంకటేష్, నవనీతమల్లేష్, ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, కరుణాకర్‌రెడ్డి, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి అధికారంలోకి రావడం ఖాయం



ప్రజాగోస- బిజెపి భరోసా కార్యక్రమంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ

బేగంబజార్, మార్చి 1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని తెలంగాణ బిజెపి నాయకులు, ఐసిఆర్‌సభ్యులు డి.గోపా ల్‌జీ అన్నారు. గోషామహల్ డివి జన్ పరిధిలోని చందన్ వాడిలో ఏర్పాటు చేసిన ప్రజాగోస-బిజెపి భరోసా కార్యక్ర మంలో స్థానిక కార్పోరేటర్ లాల్‌సింగ్,బిజెపి నాయకులు గుణవంత్‌రావు, రఘు తదితరులు పాల్గొన్నారు.

### సెట్విన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

చార్మినార్, మార్చి 1 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని తెలుగు లలిత కళాతోరణంలో మార్చి నెల 6వ తేదీన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణు గోపాలరావు తెలిపారు.ఈ సందర్భంగా మార్చి 3న బ్యూటీషియన్,4న ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులలో సెట్విన్ శిక్షణ కేంద్రాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థినులకు పోటీలను జరుపుతున్నామని,కేంద్రాలలో ప్రథమ స్థానాలలో నిలిచిన అభ్యర్థులకు మాత్రమే ఈ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. బ్లౌస్ డిజైనింగ్,డ్రెస్ మేకింగ్, జర్దోజీ, బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైయిల్,మెహిందీ డిజైనింగ్‌లలో పోటీలు జరుగుతాయని విజేతలకు ఈ నెల 6న తెలుగు లలిత కళాతోరణంలో జరగనున్న కార్యక్రమంలో బహుమతులు అందించనున్నామని ఆయన తెలియజేశారు.

## కుడా స్టేడియంలో కొత్వాల్ కేసరి కుస్తీ చాంపియన్స్ 2023 పోటీలు



విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య

చార్మినార్, మార్చి 1 ప్రభాతవార్త : హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మార్చి నెల 3 నుంచి 5వ తేదీ వరకు పాతబస్తీ ప్రభుత్వ సిటీ కళాశాల సమీపంలో ఉన్న కుడా స్టేడియంలో కొత్వాల్ కేసరి కుస్తీ చాంఫియన్ షిఫ్ (2023) పోటీలను నిర్వహించనున్నామని దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య తెలిపారు. పురానీహవేలీలోని డిసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శారీరక దారుధ్యంతో పాటు ఇప్పటికే శిక్షణ పొందిన వస్తాదులు ఈ పోటీలలో పాల్గొనవచ్చునని తెలిపారు. మార్చి నెల 2వ తేదీ గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు పోటీలలో పాల్గొ నదలచే ఔత్సాహికులు కలర్ పాస్ పోర్టు సైజు ఫోటోలను తీసుకు రావాలని ఆయన తెలియజేశారు. సీనియర్స్ విభాగంలో 50,57, 65,74, 86,97 కేజీల విభాగాలు ఉంటా యని, అలాగే మహిళా విభాగంలో 50-57,60-67,60-68 కేజీలు,టై టిల్ వెయిట్ కేటగిరిలో 80-120 కేజీలు ఉంటాయని డిసిపి సాయి చైతన్య వెల్లడించారు. విజేతలకు నగదు అవార్డు,మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు మెడల్స్‌ను ప్రధానం చేయనున్నామని, హైద రాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెం దిన రెజ్లింగ్ ఆకాడమీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### కృత్రిమ మేథ సాంకేతికతను అనుసంధానించడం ద్వార నూతన ఆవిష్కరణలు



సమావేశంలో మాట్లాడుతున్న డా. శిరీష కాశినాధుని,చిత్రంలో ప్రొ.మల్లేషం

తార్నాక, మార్చి 1 ప్రభాతవార్త: ఇంజనీరింగ్‌లోని వివిధ విభాగాలకు కృత్రిమ మేథ సాంకేతికతను అనుసంధానించడం ద్వార నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులు దృష్టి సారించాలని ఎంఫిజో ఐటీ సొల్యూషన్స్ కృత్రిమ మేధ విభాగం వ్యవస్థాపకులు డా.శిరీష కశినాథుని అభిప్రాయపడ్డారు. జాతీయ మ్యాథమెటిక్స్, సైన్స్‌డేను పురస్కరించుకొని ఒ.యూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎల్కక్టికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కృత్రిమ మేధ, మారనున్న సాంకేతిక రంగ ముఖచిత్రం అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో డా. శిరిష కాశినాథుని మాట్లాడుతూ దేశీయంగా అధివృద్ధి చేసిన అప్లికేషన్స్ వాడటం ద్వార మరిన్ని ఆవిష్కరణల దిశగా విద్యా ర్థులు, పరిశోధకులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఇతర దేశాల్లో మన జాతీయ ఆవిష్కరణలు రాణించే విధం గా నూతన ఆవిష్కరణలు ఉండాలన్నారు. ఒ.యూలో కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ విభాగాలు అందుబాటులోకి తీసుచొచ్చామన్నారు. ఒ.యూలో ఉన్న మౌళిక వసతులను వినియోగించుకొని విద్యార్థులు నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించాలని యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ. జి.మల్లేషం సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొ.పి.చంద్రశేఖర్,ఎల్కక్టికల్ విభాగాధిపతి ప్రొ.జి. మంగునాయక్, డా. ఎన్.సుశీల తదితరులు పాల్గొన్నారు.

### పిఆర్‌సి కోసం విద్యుత్ ఉద్యోగులు నిరసన



శివరాంపల్లిలోని విద్యుత్ కార్యాలయం వద్ద ప్ల కార్డులతో విద్యుత్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 1 ప్రభాతవార్త : విద్యుత్ ఉద్యోగులు బుధవారం రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి పిఆర్‌సి కోసం నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎడిఇలు ఈశ్వర్ ప్రసాద్, శ్రీనివాస్, సత్యనారాయణ,ఎఎఇ నాగమణి,జెఎఓ రవీందర్, వెంకటకృష్ణ,వేణుగోపాల్,డివిజన్ ఉద్యోగుల సంఘం (1104) యూనియన్ అధ్యక్షులు శ్రీ హరి,ప్రధాన కార్యదర్శి అజీమ్‌తో పాటు పలువురు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.పిఆర్‌సి వెంటనే ప్రకటించాలని విద్యుత్ ఉద్యోగులు డిమాండ్ చేశారు.

### రోడ్డుపై వెళుతున్న డిసిఎం వాహనంలో మంటలు



ఉప్పల్, మార్చి 1 ప్రభాతవార్త : డిసిఎం వ్యాన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగి వ్యాన్ దగ్ధం అయిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ ఆర్.గోవిందరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం హబ్సిగూడ నుంచి ఉప్పల్ వైపు చిత్తు పేపర్ల లోడుతో వస్తున్న డిసిఎం వాహనం లిటిల్ ఫ్లవర్ కళాశాల వద్దకు రాగానే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు ఫైర్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించడంతో రెండు వాహనాలు అక్కడికి చేరుకుని మంటలు అర్పివేశాయి. షార్ట్‌సర్క్యూట్ కారణంగా డిసిఎంలో మంటలు వచ్చాయని, ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదని సిఐ గోవిందరెడ్డి తెలిపారు. డిసిఎంలో చిత్తు పేపర్లు తీసుకుని వెళుతున్నారని, ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం లేదని సిఐ పేర్కొన్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలకు లోబడి వాహనాలు నడిపేలా చూసుకోవాలి



సిద్దార్థ నగర్‌లోని సెయింట్ అల్ఫోన్సెస్ హైస్కూల్‌లో ట్రాఫిక్ పై అవగాహన నిర్వహిస్తున్న ఎస్సై సిహెచ్ జ్యోతి

యూసుఫ్ గూడ, మార్చి 1, ప్రభాత వార్త : ప్రతిఒక్క వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలకు లోబడి వాహనాలు నడిపేలా చూసుకోవాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్ స్టి ట్యూ ట్ ఎస్సై సిహెచ్ జ్యోతి అన్నారు. బుధవారం సిద్దార్థ నగర్‌లోని సెయింట్ ఆల్ఫోన్సెస్ హైస్కూల్‌లో రోడ్డు భద్రత ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో విద్యార్థులకు పలు సూచనలు సలహాలను అందజేశారు.ఇందులో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసిపి జి.శంకరరాజు ఆదేశాల మేరకు ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ , లాండ్ ఆర్డర్ పరిదిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని మైనర్‌లు డ్రైవింగ్ చేయరాదని సలహాదారిపై స్టాప్ లైన్‌వద్ద ఆగాలని రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయవద్దని ట్రిపుల్ రైడింగ్ , టెలిఫోన్ డ్రైవింగ్ జీబ్రా క్రాసింగ్ వంటివి గుర్తించుకోవాలని తెలిపారు. దాదాపు 85మంది విద్యార్తులకు ఈ ట్రాఫిక్ నిబందనలపై వివరించారు. అంతేకాక ప్రస్తుతం జరుగుతున్న నేరాల గురించి ముఖ్యంగా ఆడపిల్లలకు సమాజంలో జరిగే మంచి చెడుల పరిణామాలకు కూడా వారికి వివరించడం జరిగింది. చిన్న వయసు నుంచే క్రమశిక్షణ ఏకాగ్రత, సమయం వృదా కాకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు కలిగిన పలు సందేహాలను కూడా నివృత్తి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విష్ణుప్రసాద్, హెచ్ఎమ్ ఎలెన్ పిఈటి వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి బోయిన్‌పల్లిలో కళ్లకు కనపడుతుంది : పిసిసి సభ్యులు సత్యంశ్రీరంగం



యాత్రలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేస్తున్న సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 1, ప్రభాత వార్త : హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర 9వ రోజు కూకట్‌పల్లి నియోజక వర్గం ఓల్డ్ బోయిన్ పల్లిలోని మాల బస్తీ, ఆనంద్‌కాలనీ, సమతా నగర్, హెచ్ ఏఎల్ కాలనీలలో పిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కరపత్రాల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష పార్టీల మీద దాడులు తగవని రేవంత్‌రెడ్డి మీద దాడిని తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లో ఉంటాయని అన్నారు. ప్రభుత్వ పాలనలో విఫలమైన ప్రభుత్వాలు చేతకాని తనంతో కార్యకర్తల్ని ఉసిగొల్పి రేవంత్‌రెడ్డి యాత్రమీద దాడి చేయటం చాలా దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్ర మంలో యాదగిరి, పుష్పారెడ్డి, నాగిరెడ్డి, రాజేందర్, మహేష్‌యాదవ్, అశోక్, కిర ణ్‌గౌడ్, జహంగీర్, మొయిజ్, ఫిరోజ్, మొహ్మద్‌నసీర్, క్రిష్ణారాజ్‌పుత్, మహేందర్, ముఖేందర్, శేఖర్, గజానంద్, హేమంత , శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తేనే ప్రజలు ఆదరిస్తారు

**బిజెపి రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు**



బిజెపీ స్ట్రీట్ కార్నర్ సమావేశంలో పాల్గొన్న బీజేపీ నేతలు

మెట్టుగూడ, మార్చి 1 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్క రిస్తేనే ప్రజలు ఆదరిస్తారని ప్రజా గోస బిజేపీ భరోసా బిజేపీ రాష్ట్ర ఇంచార్జి కాసం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి శారదా మల్లేష్ అధ్యక్షతన మెట్టుగూడ డివిజన్ చింతబాయి వద్ద ప్రజా గోస బిజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్ట్రీట్ కార్నర్ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి తమ సమస్యలను చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు.ప్రజలను చైతన్యం చేసేందుకు ఈ సమావేశాల ఉద్దేశ్యం అన్నారు. రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజక వర్గం ప్రజలు ఎన్నో స్థానిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిష్కరించడంలో ఇక్కడి ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమౌతున్నారని ఆరోపించారు. బిజెపీ అధికారంలోకి వస్తేనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండపల్లి సతీష్, కృష్ణమూర్తి, ప్రభుగుప్త, కనకట్ల హరి, కన్నాబిరాం, ప్రకాష్‌గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, మేకల కీర్తి హర్షకిరణ్, దిలీప్, సుక్క గణేష్ ముదిరాజ్, రమేష్ ఆకారం,అనిత, అనూష, అంబాల రాజేశ్వర రావు, హనుమంతు ముదిరాజ్, రాముర్మ, సాయిదత్తు, ఎల్.ప్రతాప్ కుమార్, శోభరాణి, లావణ్య, భాగ్యమ్మ, బానుమతి పలువురు పాల్గొన్నారు.

## కంటివెలుగు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కంటివెలుగు కేంద్రంలో సేవలు అందిస్తున్న దృశ్యం

సికింద్రాబాద్, మార్చి 1 ప్రభాతవార్త : బన్సీలాల్‌పేట్ డివిజన్ భోలక్‌పూర్ ఎవర్‌గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమ్యూనిటీహాల్‌లో బుధవారం నూతనంగా కంటివెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కమ్యూనిటీహాల్‌లో రానున్న పది రోజుల పాటు కంటిపరీక్షలు జరిపి ఉచితంచా కంటి అద్దాలను పంపిణీ చేయనున్నట్లు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంటివెలుగు కేంద్రం ఇన్‌చార్జి డాక్టర్ ప్రశాంతి కోరారు. కాగా బుదవారం దాదాపు నూటయాభై మంది కంటి పరీక్షలు జరిపించుకున్నారు. వారికి అవసరమైన మందులను, కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యాక్రమంలో నరసింహా, బాబురావు, శ్రీరాములు, నిమ్మ నాగలక్ష్మీ, లావణ్యతో పాటు ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



మాస్టర్ సురేందర్ సింగ్‌కు పుష్పగుచ్చ అందించిన శాలువాతో ఘనంగా సన్మానించిన అంబటి

మెహిదీపట్నం, మార్చి 1, ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బారాస కార్వాన్ నియోజకవర్గ నాయకులు అంబటి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ తైక్వాండో పోటీల్లో గుడిమల్కాపూర్ డివిజన్‌కు చెందిన అంబటి హాసిని పాల్గొని బంగారు పథకం సాధించడంతో బుధవారం హాసినికి పథకంతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. నేటి యువత క్రీడలకు దూరమవుతుండడం ఆవేదన కలిగించే విషయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలకు క్రీడలపై మక్కువ కలిగే విదంగా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడలు ఎంతో ప్రాదాన్యత ఇస్తూ నిధులను అత్యధికంగా కెటాయిస్తుందన్నారు. అనంతరం తైక్వాండో మాస్టర్ సురేందర్ సింగ్‌కు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవీందర్, అంబికా విద్యార్థులు ఉన్నారు.

## కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి : వైస్‌చైర్మన్ పద్మారావు



కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్‌చైర్మన్ పద్మారావు

దుండిగల్, మార్చి 1 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 11వ వార్డులోని ఇందిరమ్మకాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని వైస్‌చైర్మన్ పద్మారావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటివెలుగు కేంద్రాలకు వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్‌కార్డు తీసుకొని రావాలని, ఉదయం 9గంల నుండి సాయంత్రం 4గంల వరకు వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలను అందజేస్తారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమీషనర్ సత్యానారాయణ, కౌన్సిలర్లు సుజాతవెంకటేష్, నవనీతమల్లేష్, వైద్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### రామంతాపూర్ బాలాజీనగర్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ

ఉప్పల్, మార్చి 1 ప్రభాతవార్త : రామంతాపూర్ బాలాజీనగర్‌లో తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ బాలాజీనగర్‌లో నివసించే లీలావతి పెళ్లి ఉందని ఇంటికి తాళం వేసి బందువుల ఇంటికి వెళ్లడంతో గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఇంట్లో ఉన్న బంగారం, వెండి చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. క్రైం సిఐ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కౌకూర్‌లో హాత్ సే హాత్ జోడో యాత్ర



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న నందికంటి

అల్వాల్, మార్చి 1 ప్రభాతవార్త: అల్వాల్ సర్కిల్ పరిధిలోని కౌకూర్‌లో కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారం భించడం జరిగింది. జిల్లా పిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ యాత్రతో పాలు పంచుకున్నారు. కౌకూర్ భరత్‌నగర్ రాజీవ్ గృహకల్ప వద్ద ప్రజలు సమస్యలు ఏకరువు పెట్టుకున్నారు. మంచినీరు రోడ్లు డ్రైనేజీ దళిత బందు డబుల్ బెడ్‌రూము ఇళ్ళు తదితర సమస్యలను నందికంటి దృష్టికి తెచ్చారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అందించిన ఇళ్ళకు నేటికి కనీస వసతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో మాటలు గారడీలు తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ప్రజలకు నేటి పాలకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని తెలిపారు. పేద ప్రజలు పక్షాన ఎన్నటికి కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అధికారంలో ఉన్నా ఏమి చేయలేదని తెలిపారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం ద్వారా ప్రజలు దృష్టిని మళ్ళించి పబ్బం గడుపుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్‌తో పాటుగా పేదలు ఇళ్ళు కట్టుకోవడానికి 5లక్షలు ఇవ్వడం జరుగుతుంన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు డోలి రమేష్ చంద్రశేఖర్ సిఎల్ యాదగిరి పవన్‌కుమార్ శ్రీనివాస్ సత్యనారాయణ వీనస్ మేరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి భ్రమరాంబిక గొల్ల కేతమ్మ ఆలయ వార్షికోత్సవం



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 1, ప్రభాతవార్త : కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని సప్తగిరి కాలనీలోని చిత్తారమ్మ గుడి దగ్గర వెలసిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి భ్రమరాంబిక, గొల్ల కేతమ్మ దేవాలయ 18వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగియి. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వైజరీ కమిటీ మెంబర్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూకట్‌పల్లి గొల్ల కురుమ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్ల కురుమ సంఘం సభ్యులు రాజేశ్వరరావును శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి గొల్ల కురుమ సంఘం సభ్యులు గండి మల్లేష్‌యాదవ్, వినోద్‌యాదవ్, మనోజ్‌యాదవ్ పాల్గొన్నారు.

## పేదల పక్షపతి సాయన్న

చిక్కడపల్లి, మార్చి 1 ప్రభాతవార్త: పేదల పక్షపాతి మల్కాజిగిరి శాసనసభ్యుడు జి.సాయన్న అని బిఆర్ఎస్ రాష్ట్ర నేత, వివిఎస్టీ వర్కర్స్‌యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల మరణించిన ఎమ్మెల్యే జి.సాయన్న సంస్మరణ సభ నగరంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సాయన్న కుమార్తెలు లాస్య నందిత, నమ్రత, నివేదితలను ఓదార్చారు. ఈ సందర్భంగా విఎస్ఆర్ మాట్లాడుతూ ఏ వర్గానికి చెందిన వారైనా అక్కున చేర్చుకుని వారి సమస్యలను పరిష్కరించిన వ్యక్తి సాయన్న అని, అందరి నుంచి ప్రశంసలు అందుకున్న గొప్ప మానవతావాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు రేషం మల్లేష్, నేతా శ్రీనివాస్, సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, కార్తీక్‌యాదవ్, సిద్దిక్, సాయియాదవ్, వెంకటేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## జాతి కోసం ప్రాణాల్లరించిన వీరులు



ఎంఆర్‌పిఎస్ అమరవీరులకు నివాళ్లు ఆర్పించిన మాజీ శాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్

బేగంబజార్, మార్చి 1ప్రభాతవార్త: జాతి కోసం సంక్షేమం, అభివృద్ధి కోసం తమ ప్రాణాలను ఆర్పించిన గొప్ప వీరులని మాజీ శాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్ పేర్కొన్నారు. ఎబిసిడి కోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోన్నాల సురేందర్‌మాదిగ, మహేష్, దామోదర్ మాదిగ త్యాగాలను గుర్తు చేసుకునా న్నరు. ఈ సందర్భంగా పోన్నాల సురేందర్‌మాదిగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వి.శ్రీనివాస్‌గౌడ్, విజయ్‌ముదిరాజ్, విజయ్‌కుమార్, రాము, ఆర్.ఎ.వినోద్‌కుమార్, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ, బీఆర్ఎస్‌లు విఫలం

**యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్ యాదవ్**



హాథ్ సే హాథ్ జోడో యాత్రలో అనిల్‌కుమార్ యాదవ్

ధర్నాచౌక్, మార్చి 1, ప్రభాతవార్త: ప్రజా సమస్యలు పరిష్కరించటంలో కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ రెండూ విఫలమయ్యాయని యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. బుధవారం హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఆయన ముషీరాబాద్ నియోజ కవర్గంలోని కవాడిగూడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర ధరలు ఆకాశానికి అంటుతూ సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉంటే ధరలను నియంత్రణ చేయలేని ప్రభుత్వం చోద్యం చూస్తోందని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలుచేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ప్రజల ను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వి.డి.కృష్ణ, ధర్మేందర్, సాయిబాబా, మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్, లక్ష్మణ్, భాస్కర్, పాశం అనిల్‌యాదవ్, బాబూరావ్, కుమార్, రాము, ప్రభాకర్, మేడి సురేష్, కవిత పాల్గొన్నారు.

## ఆర్.కృష్ణయ్య పోరాట ఫలితమే డైట్ ఛార్జీల పెంపు

**బిసి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి.రాజ్‌కుమార్**

హైదరాబాద్, మార్చి 1,ప్రభాతవార్త: బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితమే సంక్షేమ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు పెంపునిర్ణయం అని బిసి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి.రాజ్‌కుమార్ అన్నారు. ఈమేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, డైట్ ఛార్జీలు పెంచాలని ఆర్.కృష్ణయ్య నాయత్వంలో కొద్దినెలలుగా సంక్షేమకార్యాలయాల ముట్టడి, మంత్రి కార్యాలయం వద్ద ఆందోళన వంటి కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించామన్నారు. అలాగే మంత్రులు గంగల కమలాకర్, ఆర్థిక మంత్రి హారీశ్‌రావు దృష్టికి విద్యార్థుల స్థితితగతులను తీసుకెళ్ళారన్నారు. ఈసందర్భంగా తమ పోరాటాన్ని గుర్తించిన ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు 25శాతం డైట్ ఛార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకుందని దాన్ని తాము స్వాగతిస్తున్నాని భవిష్యత్‌లోనూ విద్యార్థుల సంక్షేమానికి పోరాటం చేస్తామన్నారు.

## సాయన్న సేవలు మరువలేనివి : జంపన




ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 1 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న నియోజకవర్గం ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బుధవారం కంటోన్మెంట్‌లో ఏర్పాటు చేసిన సంతాపసభలో ఆయన పాల్గొని సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, నాయకులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని వినతి



ఎమ్మెల్సీ రాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, మార్చి 1 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సంక్షేమసంఘాల నేతలు గురువారం ప్రభుత్వవిప్, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన నివాసంలో మార్యదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తమతమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాల ద్వారా కోరారు, స్పందించిన ఆయన సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని హామినిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంక్షేమసంఘాల నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు..** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహాదూర్‌పల్లిలోని శ్రీవెంకటేశ్వర కాలనీవాసులు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసి మరిన్ని ఉన్నతస్థానాలు అందుకోవాలని అభిలషించారు. కార్యక్రమంలో మల్లికార్జున్‌రెడ్డి, రఘుపతిరావు, ఎండి.ఉమర్ పాల్గొన్నారు.

### పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి: పివోడబ్ల్యూ డిమాండ్

సైఫాబాద్, మార్చి 1 ప్రభాతవార్త: పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరను తక్షణమే తగ్గించాలని ప్రగతి శీల మహిళా సంఘం డిమాండ్ చేసింది. లేని పక్షంలో మహిళలంతా పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ హెచ్చరించారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువులన కొనుగోలు చేయలేక ప్రజలు అల్లాడిపోతున్నారని, 500 రూపాయలు ఉండే వంట గ్యాస్ సిలిండర్‌ను ధరను 1105 రూపాయలకు పెంచిన ప్రభుత్వం ఇది చాలదన్నట్లుగా మరో 50 రూపాయలు పెంచడం సిగ్గుచేటని ఆమె నిశితంగా విమర్శించారు. తక్షణమే పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు.

## నీటి ఎద్దడి రాకుండా చర్యలు

**కార్పొరేటర్‌పావనీ వినయ్‌కుమార్**



వాటర్‌బోర్డు జీఎం రామకృష్ణను కలిసిన గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, మార్చి 1 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో వేసవికాలంలో నీటిఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ వాటర్‌బోర్డు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం వాటర్‌బోర్డు డివిజన్-5 జనరల్ మేనేజర్ రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్ కూడా పాల్గొన్నారు. మంచినీటి సరఫరా విషయంలో ప్రజల నుంచి వివిధ రూపాల్లో ఫిర్యాదులు వస్తున్నాయని, లోప్రెషర్, కలుషిత నీరు సరఫరా సమయపాలన లేకపోవడం, డ్రైనేజ్ ఓవర్‌ఫ్లో తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మ్యాన్‌హోళ్ళ నుంచి తొలగించిన సిల్ట్‌ను త్వరితగతిన తొలగించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తోందని, వేసవి కాలంలో మంచినీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జీఎం రామకృష్ణ అధికారులు, సిబ్బందితో చర్చించి ప్రజలకు అమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## నవభారత లయన్స్‌కు 10 అవార్డుల ప్రదానం

చిక్కడపల్లి, మార్చి 1 ప్రభాతవార్త: సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించినందుకుగాను నవభారత లయన్స్‌కు 10 అవార్డులను సొంతం చేసుకున్నట్లు ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్ వివరించారు. బుధవారం అశోక్‌నగర్‌లోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హిప్నో పద్మాకమలాకర్ వివరాలు వెల్లడించారు. ఉత్తమ అధ్యక్ష, కార్యదర్శులుగా సిహెచ్.గోపాలకృష్ణ, డాక్టర్ కరోలిన్, సామాజిక సమస్యలపై అవగాహన కార్యక్రమాలకుగాను డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్‌కు పురస్కారం అందుకున్నారు. బి.వినయ్‌కు ఆంగన్వాడీ కేంద్రాలు, పునరావాసం కోసం ఉత్తమ స్పాన్సర్, దత్తత అవార్డులను జి.కిష్ణవేణికి అందించి గౌరవించారు. మణికోడలో ఆంగన్వాడీ కేంద్రాన్ని పునరుద్దరించడం, ప్రమాద బాధితులకు కృత్రిమ అవయవాలను అందించడం, లియో క్లబ్ పొడగింపు, సామాజిక సమస్యలపై అవగాహన కార్యక్రమాలు, దత్తత తీసుకున్న స్లమ్‌ప్రాంతాలు, హంగర్ రిలీఫ్ అవార్డులను క్లబ్ అందుకున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జె.టి.విద్యాసాగర్, సిహెచ్.సత్యనారాయణ, డాక్టర్ మహేంద్ర కుమార్‌రెడ్డి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసి కళాభవన్‌లో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి సభ

చిక్కడపల్లి, మార్చి 1 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 86వ జయంతి కార్యక్రమం బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసి కళాభవన్‌లో గురువారం నిర్వహించనున్నారు. సాయంత్రం జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ బిసీ కమిషన్ పూర్వ చైర్‌పర్సన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య, ఎఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మానిక్‌రావు ఠాక్రే హాజరవుతారని, ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ, సుప్రీంకోర్టు న్యాయవాది ఎన్.రామచంద్రరావు తదితరులు పాల్గొంటారని శాసనసభ్యుడు, ఎఐసిసి కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీపాదరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సీనియర్ పాత్రికేయులు, టియుడబ్ల్యుజె అధ్యక్షుడు నగునూరి శేఖర్, జిఎంసి గ్యాస్ట్రో విభాగం అధిపతి డాక్టర్ శ్రావణ్‌కుమార్, బాక్సర్, బంగారు పతక విజేత బండారి తన్మయి యాదవ్‌లకు అవార్డులను ప్రదానం చేయబోతున్నట్లు తెలిపారు.

## ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ.. పార్టీ బలోపేతం చేయాలి




వివేకానందనగర్ కాలనీలో శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ మాదవరం కాంతారావు, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరిశ్చంద్రా రెడ్డి

యూసుప్‌గూడ, మార్చి 1, ప్రభాతవార్త : ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ బిజెపిపార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషిచేయాలని నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ మాదవరం కాంతారావు అన్నారు. వివేకానందనగర్ కాలనీలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజా గోస బిజెపి బరోసా శక్తికేంద్రం కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిధులుగా నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాదవరం కాంతారావు, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరిశ్చంద్ర రెడ్డి సీనియర్ నాయకులు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, పాల్గొన్నారు. శక్తికేంద్రం సమావేశం ఇన్‌చార్జ్ గోనేల సుదర్శన్ ముదిరాజ్, బూత్ నెం.258, 259, 260,261 కి సంబందించిన వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా బిజెపి పార్టీ చేపట్టే కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో పార్టీని మరింత పటిష్ట పరిచేందుకు బూత్ స్థాయినుంచి నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ స్పీకర్‌రావు, డివిజన్ బిజెపి అధ్యక్షులు విజయ్‌కుమార్, ప్రధానకార్యదర్శి బొంతు హరికృష్ణ, ఉపాధ్యక్షులు కృష్ణశర్మ, వెంకటరెడ్డి, అంకిత్ సింగ్, జితేందర్, రాకేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రతి పాటకు శాస్త్రీయ నృత్య నీరాజనం

**జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ**



ప్రసంగిస్తున్న జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ

చిక్కడపల్లి, మార్చి 1ప్రభాతవార్త: శాస్త్రీయ నృత్య సంగీత విభావరిలో శాస్త్రీయతను కాపాడుకుంటూనే, ఆధునిక ఆలోచనలు చేయాలని జాతీయ సినీగేయరచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ వ్యాఖ్యానించారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో 'శాస్త్రీయ నృత్యగురువులల ఆత్మీయ సమ్మేళనం' కార్యక్రమం భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. శ్రీశ్రీ, గుర్రం జాషువా, గురజాడ వంటి వారు దేశభక్తి గేయాలకు అభ్యుదయ పాటలకు శాస్త్రీయ నృత్యాలను జోడించాలని, కళలను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సభ నిర్వహించడం జరిగిందన్నారు. శాస్త్రీయ నృత్యగురువులుందరికి ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలని, గుర్తింపు కార్డులున్న నాట్య గురువులకు 'కళాబంధు' పథకం కింద రూ.10లక్షల ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వీరందరికి ఆధునికతపై శిక్షణ తరగతులు, వర్క్‌షాప్‌ల ద్వారా రచయితలు కవులు, కళాకారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ నృత్య మహోత్సవాలకు ఉచిత వేదికలు ఏర్పాటు చేయాలని, శాస్త్రీయ నృత్య గురువులకు వృద్దాప్య ఫించన్‌లు నెలకు రూ.10వేలు ఇవ్వాలని కోరారు. శాస్త్రీయ నృత్యాలను ప్రభుత్వాలే ప్రోత్సహించి అవకాశాలు కల్పిస్తే అధ్భుతాలు సృష్టిస్తారన్నారు. మరో మూడు నెలల్లో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అతిపెద్ద నృత్యోత్సవాలు నిర్వహించబోతున్నామని, నృత్యగురువులందరూ ప్రజాపాటకు శాస్త్రీయ నృత్యాలతో సిద్దంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం ఉపాధ్యక్షుడు కె.సుజావతి, ప్రవాసభారతీయురాలు డి.సుశీల, రత్నశ్రీ పాల్గొన్నారు.

# కళాశాల వ్యాపార జ్వాలో మరో విద్యార్థి స్వాతిక్ బలి

**బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఆరోపణ**



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

సైఫాబాద్, మార్చి 1 ప్రభాతవార్త: శ్రీచైతన్య కళాశాల వ్యాపార జ్వాలలో మరో విద్యార్థి సాత్విక్ బలి చెందడం పట్ల తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ తీవ్ర ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ విద్యా సంస్థల్ని కృష్ణనది అవతలిగట్టుకు తరమివేస్తానని భీరాలు పలికిన కెసిఆర్ తదితరులు నేడు జరుగుతున్న దారుణాలపై స్పందించకపోవడం, చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. బుధవారం బిసి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. శ్రీచైతన్య, నారాయణ తదితర కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల అరాచకాలను నియంత్రించడానికి అందుబాటులో మార్గదర్శకాలు ఉన్నప్పటికి వాటిని తుంగలో తోక్కి ఈ దురాగతాలకు అవకాశం కొనసాగించే ప్రభుత్వ విధానాలను తక్షణమే పునఃసమీ క్షించుకుని తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో తగు మూల్యం చెల్లిం చుకోవలసి వస్తుందని హెచ్చరించారు. గత రెండున్నర దశాబ్ధాలుగా తెలంగాణలోని మధ్యతరగతి ప్రజల పాలిట శాపమై వారి రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్న ఇలాంటి విద్యా సంస్థలు కొనసాగించడమే ప్రభుత్వ తక్షణమే కఠినమైన మార్గదర్శకాలను రూపొందించడమే కాకుండా అమలు చేయాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు.

### కార్పోరేట్ ధనదాహానికి మరోక విద్యార్థి ఆత్మహత్య

నార్సింగ్ ప్రాంతంలో ఉన్న శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సాత్విక్ ఆత్మహత్య చేసుకోవడం పట్ల తెలంగాణ దళిత బహుజన విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడు వలిగొండ శ్రీనివాస్ దారుణమన్నారు. ఇందుకు బాధ్యులైన ప్రిన్సిపల్, ఎజిఎం, వైస్-ప్రిన్సిపల్, వార్డెన్ తదితరులపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రోజు రోజుకు కార్పోరేట్, ప్రైవేట్ కళాశాలల వేదింపులు పెరిగిపోతున్నాయని, ఒకవైపు లక్షల కొద్ది ఫీజులు దండుకుంటున్న యాజమాన్యాలు ర్యాంక్‌ల కోసం విద్యార్థులపై వత్తిడి చేస్తున్నాయని, ఆ వత్తిడీలను భరించలేక విద్యార్థులు ఆత్మహత్మలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే వందలాది మంది విద్యార్థులు బలైనారని, ప్రస్తుతం పరీక్షలు జరుగబోతున్న నేపథ్యంలో యాజమాన్యాలు పిల్లలపై వత్తిడీలు చేయడం మానుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వ అధికారులు సకాలంలో స్పందించి చర్యలు తీసుకోకపోవడం వల్లనే దారు ణాలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని, ఆ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని వలిగొండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

### సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలి



సైబర్ జాగ్రుక దివస్ కార్యక్రమంలో మాట్లాడుతున్న నేరెడ్‌మెట్ సీఐ నరసింహ్మా స్వామి

నేరెడ్‌మెట్ మార్చి 1 ప్రభాతవార్త: సైబర్ నేరాల బారిన పడకుండా యువత, విద్యార్థులు, ప్రజలు పూర్తిగా అవగాన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు పాటించాలని నేరెడ్‌మెట్ సీఐ నరసింహ్మా స్వామి పేర్కొన్నారు. బుధవారం నేరెడ్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఈస్ట్ చంద్రగిరి కాలనీ నవభారత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైబర్ జాగ్రుక దివస్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఇతరులకు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లలో ఓటిపిలు చెప్పాలని ఫోన్‌ఫే, గూగుల్ పే, పెటియం, కేవైసిల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఎస్పీలోకి బిఆర్ఎస్ నేత కె.పి.విశాల్

## త్వరలోనే పార్టీలో చేరుతానని విలేఖరుల సమావేశంలో వెల్లడి



మీడియా సమావేశంలో బీఎస్పీ ఎంపీ రాంజీగౌతం, కె.పి.విశాల్‌గౌడ్

పేట్‌బషీరాబాద్, మార్చి1 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకుడి తనయుడు బహుజన సమాజ్ పార్టీ ఎంపీ రాంజీగౌతం ఆహ్వానం మేరకు పార్టీలో చేరుతున్నట్లు బుధవారం ప్రకటించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ డీసీసీ అధ్యక్షుడు కె.ఎం ప్రతాప్ నివాసానికి చేరుకున్న బహుజన సమాజ్‌పార్టీ ఎంపీ రాంజీ గౌతం కె.పి.విశాల్‌గౌడ్‌తో సమావేశమై తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. అనంతరం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిన విశాల్‌గౌడ్ బీఎస్పీ పార్టీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ నినాదంతో దోపిడీ జరుగుతుందని ఆరోపించారు. నియోజకవర్గంలోని కొన్ని వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నియోజకవర్గాన్ని సర్వనాశనం చేస్తున్నారని, ఈ కబ్జాదారులకు ముఖ్య నేతలు సహకరిస్తున్నారన్నారు. పేట్‌బషీరాబాద్, అంగడీపేట్, కైసర్‌నగర్ తదితర ప్రాంతాలలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూముల పరిరక్షణకై 'సేవ్ కుత్బుల్లాపూర్' నినాదంతో బీఎస్పీ పార్టీ వేదికగా పోరాటం చేస్తామన్నారు. నియోజకవర్గం పరిధిలో వంద పడకల ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాల ఏర్పాటు దిశగా ముందుకు సాగుతామని, బీఎస్పీ పార్టీలో చేరిక తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

# సినిమా అవకాశాలకోసం వెతికేవారి కోసం ప్రత్యేక యాప్

## ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించిన అనిల్ దీకొండ, భానుచందర్




యాప్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త: సినిమాల్లో అవకాశం పొందేందుకు ఔత్సాహిక యువతకోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించినట్లు ఆఫ్‌బిట్ నెక్ట్స్ యాప్ ఆవిష్కర్తలు అనిల్ దీకొండ, భానుచందర్ దీకొండలు తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆఫ్‌బీట్ నెక్ట్స్ యాప్‌ను నవీన్, భరత్‌లతో కలిసి ఆవిష్కరించారు. అనిల్ దీకొండ మాట్లాడుతూ మూడేండ్ల క్రితం ఓయువతి సినిమా అవకాశాలు కోసం తల్లిదండ్రులను ఎదురించి నగరానికి వచ్చి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని, అది చూసి చలించిన తాను యాప్‌ను రూపొందించానని తెలిపారు. గూగుల్ ప్లేస్టోర్ ద్వారా ఈయాప్‌డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఎలాంటి రుసుము లేకుండా ఉచిత సేవలు పొందవచ్చునన్నారు. డైరెక్షన్, యాక్టింగ్, డ్యాన్సింగ్, పాటలు, సంగీతం తదితర విభాగాల్లో అవకాశాలు పొందేందుకు తమ టాలెంట్‌ను వీడియో ఫోటో ద్వారా పంపించవచ్చునని, డైరెక్టర్లు ఇతర సాంకేతిక విభాగం తమ యాప్‌తో అనుసంధానమై ఉన్నారన్నారు. తద్వారా ఆడిషన్లు నిర్వహించడం లేదా అవకాశాలు కల్పిస్తారన్నారు. ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మాదిగ అమరవీరులకు నివాళ్లు



ఎస్‌వినగర్‌లో మాదిగ అమరవీరులకు నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

గోషామహల్, మార్చి 1(ప్రభాతవార్త: ఎస్సీ ఎ.బి.డి.సి వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలలో పాల్గొన్ని వారి సేవలను మాదిగ జాతికి అందించి అమరులైన గొప్ప వీరులని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్‌మాదిగ అన్నారు. పురానాపూల్ ఎస్‌వినగర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సీ ఎబిసిడి కోసం ప్రాణాలను అర్పించిన పోన్నాల సురేందర్‌మాదిగ, దామోదర్, మహేష్ మాదిగ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో టి హక్కుల దండోరా నాయకులు పందుల గోపాల్, పెంజర్లశ్యామ్‌కుమార్, కమలపల్లి బాల్‌రాజ్, జీడిమెట్ల నాగరాజ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్‌మాదిగ మాట్లాడుతూ జాతి కోసం ప్రాణాలను అర్పించిన అమర వీరులను నిరంతరం స్మరించాలన్నారు.

**అఫ్జల్‌గంజ్..** ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులకు మురళీధర్‌బాగ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్థూపం వద్ద బిఆర్ఎస్ నాయకులు గడ్డం అశీష్‌కుమార్‌యాదవ్, ఎంఆర్‌పిఎస్ గోషామహల్ నియోజకవర్గం నాయకులు పూజల్లో రవిమాదిగ, కె.శ్రీనివాస్‌మాదిగ, అనిల్‌మాదిగ, ఎస్.ధన్‌రాజ్‌లు నివాళ్లు అర్పించారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోన్నాల సురేందర్‌మాదిగ, దామోదర్‌మాదిగ, మహేష్‌మాదిగలు తమ ప్రాణాలు అర్పించినట్లు తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



చెరువలో లభ్యమైన శ్రీకాంత్ మృతదేహం

దుండిగల్, మార్చి 1 ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడేం జిల్లా, బూర్గంపాడు మండలం, ఐరవింది గ్రామానికి చెందిన నుసుము శ్రీకాంత్‌రెడ్డి(28) దంపతులు జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చి దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలో నివాసం ఉంటున్నారు. శ్రీకాంత్‌రెడ్డి యూపివిసి విండోస్, డోర్స్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తూండగా బార్య గృహిణి. ఈక్రమంలో గతనెల 27న ఉదయం 9గంలకు ఇంటి నుండి బయటకు వెళ్ళిన శ్రీకాంత్‌రెడ్డి అదేరోజు రాత్రి 8గంటల వరకు కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడాడు. అయితే రాత్రి పొద్దుపోతున్న ఇంటికి రాకపోవడంతో పాటు అతని ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు తెలిసిన చోట్ల ఆరా తీసిన ఫలితం లేకుండా పోవడంతో పోలీసులకు ఆశ్రయించారు. బుధవారం మల్లంపేట ఖత్వ చెరువు గట్టు వద్ద అతని బైక్ కనిపించడంతో అనుమానించిన పోలీసులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా శ్రీకాంత్‌రెడ్డి మృతదేహం లభ్యమైంది. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా మృతుడు కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడని, ఈనేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడవుండవచ్చునని ప్రాథమిక విచారణలో తెలిసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు.

# సాహిత్య సంగీతాలు మానసిక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయి

## బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

చిక్కడపల్లి, మార్చి 1 ప్రభాతవార్త: సాహిత్య సంగీతాలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపకరిస్తాయని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. సూర్యోదయ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో ఘంటసాల గానగౌతమి లైవ్ ఆర్కెస్ట్రా కార్యక్రమం 'అపర ఘంటసాల' అవార్డుగ్రహీత, ఉభయ తెలుగురాష్ట్రాల గుర్తింపు పొందిన చిప్పాడ నాగేశ్వరరావు, శివశంఖరి గీతాంజలి ఆధ్వర్యంలో జరిగింది. ప్రత్యేక ఆహ్వానితుగా కళాబ్రహ్మ, వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో జల్దారెడ్డి, కళాభిమాని ఇ.గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ గాయనీ 'శివశంఖరి' గీతాంజలితో పాటు గాయకులు సిహెచ్.రామకోటేశ్వరరావు, తణుకు రాజు, జి.వి.భాస్కర్ తదితరులు అద్భుతంగా గానం చేశారు. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ చిప్పాడ నాగేశ్వరరావు గొంతులో ఘంటసాల పరకాయ ప్రవేశం చేశారని కొనియాడారు. కళాకారులను ప్రోత్సహించడం, ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సురేఖారెడ్డి మాట్లాడుతూ స్వార్థం లేని సహాయం బీపీ, షుగర్ వ్యాధులు లేకుండా చేస్తుందని అన్నారు. వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలో చిప్పాడ నాగేశ్వరరావును 'గాన కళాతపస్వీ' బిరుదుతో సత్కరించారు.

# 'కాశీవిశ్వనాథునికి స్వర నృత్యాభిషేకం'

చిక్కడపల్లి, మార్చి 1 ప్రభాతవార్త: భారత్ ఆర్ట్స్ అకాడమి ఆధన్వర్యంలో 'కాశీవిశ్వనాథునికి స్వర నృత్యాభిషేకం' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు కె.వి.రమణారావు వివరించారు. బాగ్‌లింగంపల్లిలో ఆయన బుధవారం ఆయన మాట్లాడుతూ ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో మే 27న ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు వివరించారు. అదే విధంగా తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో అన్నమాచార్య స్వరనృత్యనీరాజనం పేరుతో మరో కార్యక్రమాన్ని మే 14న నిర్వహిస్తున్నామని వివరించారు. మే 1వతేదీలోపు పూర్తి వివరాలు అందించాల్సి ఉంటుందన్నారు

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, మార్చి 1 ప్రభాతవార్త : విద్యుత్ తీగలకు అడ్డు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా డీ.పోచంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు 11కెవి ఏజిఎల్ గాగిల్లాపూర్, ఐడిఏ ఫీడర్ల పరిధిలోని డీ.పోచంపల్లి గ్రామ ప్రధాన రహదారి, సారేగూడెం, ఎమ్మెల్లార్ కళాశాల పరిసర ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు, 11కెవి గండిమైసమ్మ ఫీడర్ పరిధిలోని గండిమైసమ్మ ఎక్స్‌రోడ్స్, ఆంధ్రాబ్యాంక్ వెనుకాల ప్రాంతాలు, ప్రగతి స్కూల్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు తెలిపారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

# ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆహ్వానం



భూపతిరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నవీన్‌రెడ్డి తదితరులు

దుండిగల్, మార్చి 1 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గాగిల్లాపూర్‌లోని గ్రామ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటి సభ్యులు గురువారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో నవీన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన మున్సిపల్ సిబ్బంది



పొంగుతున్న డ్రైనేజీకి మరమ్మత్తులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

కొంపల్లి, మార్చి1 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సినీప్లానెట్ రహదారిలోని మల్లారెడ్డి కాంప్లెక్స్ వద్ద డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. స్థానికులు, వాహనదారులు, పరీక్షలకు హాజరయ్యేందుకు వచ్చిన విద్యార్థులు మురుగు నీరు ప్రవహిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని స్థానికులు మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదు చేయగా బుధవారం మరమ్మత్తులు ప్రారంభించి సమస్యను పరిష్కరించారు.

# ఇంటి స్థలాలపై యాజమాన్యపు హక్కులు



ఇంటి స్థలానికి యాజమాన్యపు హక్కు కల్పిస్తున్న మంత్రి తలసాని

అడ్డగుట్ట, మార్చి 1 ప్రభాతవార్త: ఎన్నో సంవత్సరాల నుంచి టెనెంట్‌లుగా కొనసాగుతున్న తమకు, తమ స్థలంపై యాజమాన్యపు హక్కు కల్పించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన కృషిని ఎన్నడు మరువలేమని లీజ్ దారులు మంత్రి తలసానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం సికింద్రాబాద్‌లోని మారేడ్‌పల్లి, జీరా, నల్లకుంట ప్రాంతాల్లోని ప్రభుత్వ స్థలాల్లో 50 యేండ్లకు పై బడి నుంచి లీజ్ రూపంలో నివాసం ఉంటున్న టెనెంట్లకు ఇంటి స్థలాలపై యాజమాన్యపు హక్కు కల్పించేందుకు జారీ చేసిన పత్రాలను బుధవారం మంత్రి తలసాని చేతుల మీదుగా నల్లగుట్టలోని 600 కుటుంబాలకు ఇంటి స్థలాలపై యాజమాన్యపు హక్కు మంజూరు పత్రాలను తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట్ డివిజన్ కార్పోరేటర్ అరుణ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 3 రోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 1 ప్రభాతవార్త: అంబర్‌పేటలోని వాటర్‌వర్క్స్ గ్రౌండ్‌లో బుధవారం నుంచి మూడు రోజులపాటు 24 టీమ్‌లతో జరగనున్న అంబర్‌పేట యూత్ క్రికెట్ టోర్నమెంట్‌ను బిఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి, కాచిగూడ డివిజన్ మాజీ కార్పోరేటర్ ఎక్కల కన్నా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ పులి జగన్, అమ్మాదన్‌నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ హస్మత్‌ఉస్సేన్, సీనియర్ నాయకులు నగేష్‌గౌడ్, ఎం.జనార్దన్, జెడి రాహుల్, ఎండి బాబా, ప్రకాష్‌రెడ్డి, లక్ష్మి, సూర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్



నాలా పనులను పరిశీలిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, మార్చి1 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 17,19వడివిజన్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం మేయర్ కొలన్ నీలాగోపాలొరెడ్డి పరిశీలించారు. కౌసల్య కాలనీలో ఎస్ఎన్‌డిపి నాలా నిర్మాణం, బాచుపల్లి చౌరస్తా వద్ద హెచ్ఎండిఏ ఫ్లైఓవర్, రోడ్డు వెడల్పు పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు మేయర్ సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, ఆగం రాజుముదిరాజ్, కాసాని సుధాకర్ ముదిరాజ్, ఎన్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు, కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : బోర్డు సభ్యుడు రామక్రిష్ణ




తిరుమలగిరిలో ప్రధాన మంత్రి జన్‌దివాస్‌లో ప్రంగిస్తున్న కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 1 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా ప్రధాన మంత్రి జన్‌దివాస్ ద్వారా ఏర్పాటు చేసిన మెడికల్ షాపుల్లో ఔషదాలు కొనుగోలు చేస్తే 50 నుంచి 90 శాతం రాయితీ లభిస్తుందని కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు బుధవారం తిరుమలగిరిలో నూతనంగా ఏర్పాటు చేసిన మోడి జనరిక్ మెడి కల్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో జన ఔషధ జన్‌చేతన్ అబియాన్ ఎండి గోపు రమణారెడ్డి కంటోన్మెంట్ బిజెపి నాయకులు కె.బి.శంకర్, ప్రభు, వివేక్, అవాస్, మిశ్రా, డి.కె.సింగ్, నోడల్ ఆఫీసర్ సౌరబ్ సింగ్, జన్ ఔషధ కేంద్రాల జిఎం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# రేవంత్‌పై దాడికి నిరసనగా సిఎం దిష్టిబొమ్మ దహనం

సరూర్‌నగర్, మార్చి 1 ప్రభాతవార్త: హాత్ సే హాత్ జోడో యాత్ర సందర్భంగా భూపాలపల్లిలో జరిగిన కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై టిఆర్ఎస్ గూండాలు కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేయడాన్ని నిరసిస్తూ హైదరాబాద్ శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం మంద మల్లమ్మ చౌరస్తాలో డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిపై దాడి అప్రజాస్వామికమనీ దీనికి బిఆర్ఎస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేశ్‌గౌడ్, కీసర యాదిరెడ్డి, ఆల శ్రీనివాస్‌రెడ్డి, గెల్ల సుభాష్‌రెడ్డి, పైళ్ళ శేఖర్‌రెడ్డి, ఎరుకల మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అయూష్మాన్ గ్రూప్ ఆఫ్ చారిటీస్ సేవలు ఎంతో గొప్పవి : కార్పోటర్ పన్నాల



మహిళలకు పింఛన్లు అందజేస్తున్న కార్పోరేటర్ పన్నాల

నాచారం, మార్చి 1 ప్రభాతవార్త: అయూష్మాన్ గ్రూప్ ఆఫ్ చారిటీస్ సేవలు ఎంతో గొప్పవని మల్లాపూర్ కార్పోటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. యూష్మాన్ గ్రూప్ ఆఫ్ చారిటీస్ ఆద్వర్యంలో మల్లాపూర్ నెహ్రూనగర్‌లో మహిళలకు పెన్షన్లను అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పోరేటర్ ముఖ్య అతిథులుగా హాజరై పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేద మహిళలకు ప్రతి నెల రూ.1500 ఇవ్వడం ఎంతో మంచి కార్యక్రమం అన్నారు. ఇంకా వారి సేవలను మరికొంత మంది మహిళలకు ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పన్నాల ఆయూష్మాన్ గ్రూప్ ఆఫ్ చారిటీస్ చైర్మన్ శ్రీదేవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూనగర్ కాలనీ అసోషియేషన్ అధ్యక్షులు నాగారం బాబు, కార్యదర్శి చిన్న, దుర్గయ్య, నర్సింగ్‌రావు, దేవయ్య, రమణ పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

## జేఏసీ సైబర్ సిటీ చైర్మన్ రామ్మోహన్



ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 1, ప్రభాతవార్త : పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ మేరకు బుధవారం కూకట్‌పల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్‌లోని ఉద్యోగుల ఆధ్వర్యంలో కెపిహెచ్‌బి కాలనీలోని సంస్థ కార్యాలయం వద్ద ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో డీఈలు, ఏఈలు సహా 500మంది ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, యాజమాన్యానికి వ్యతిరేకంగా వారు పద్దె ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలని, పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అనానరు. అవసరమైతే సమ్మెకు సైతం దిగుతామని హెచ్చరించారు. గత సంవత్సరం ఏప్రిల్ వరకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ సిటీ జేఏసి చైర్మన్ రామ్మోహన్, కన్వీనర్ ఏడీ శ్యాంప్రసాద్, కో కన్వీనర్ వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ ఆర్.రాధయ్య, పరశురామ్, మధుసూధన్‌రావు, ఏఈ శ్రీనివాస్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామలింగేశ్వర స్వామి కల్యాణం

మేడ్చల్, మార్చి 1. ప్రభాతవార్త : మేడ్చల్ ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీ దాక్షాయని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం కనుల పండుగగా జరిగింది. మేడ్చల్ పట్టణంలోని రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం వేడుకలు గత నాలుగు రోజులుగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం రాత్రి ఆలయ మండపంలో వేద పండితులు స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా హోళి పండుగకు వారం రోజులు ముందుగా జరిగే జాతర ఉత్సవాలకు వేలాది మంది పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయము, శేరిలింగంపల్లి సర్కిల్-20, SLP జోన్, GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నిట్ నెం.60/EE/CIR-20/SLPZ/GHMC/2022-23, తేది: 01.03.2023
పని తరహా: 1) ఇతర పని, అంచనా విలువ (రూ.లక్షలలో): 4.90, బిడ్‌ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది మరియు సమయము: 01.03.2023న మ.3.00 గం.లు, 04.03.2023న మ.3.00 గం. అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నెం: EE, CIR-20, SLPZ, GHMC, 9849906745.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సర్కిల్-20, GHMC
DIPR.No.12939-PP/CL/Advt/1/2022-23, తేది: 01.03.2023



వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I ARBAZ SHAIK, R/o.H.No.1-11-20/1, Begumpet basti, Near Govt School, Secunderabad, Hyd, T.S, Changed My Name As ARBAAZ SHAIK S/o. JALAL SHAIK.

★ I SARINA FIRDOUS R/o.17-4-743, Near Post Office Yakutpura. Hyd-23, Changed My Name As SALEENA FIRDOUS W/o.ABDUL GAFFAR KHAN.

★ I Mahatma Munishanandji, R/o.H.No.21-7-631/3, Chellapura, Charminar, Hyd-02, T.S. Changed My Name As MAHATMA MUNISHANAND S/o. SHRI SATPALJI MAHARAJ.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**PUBLIC NOTICE**

The public in general are hereby informed that my client **Smt. P.RajaniShantha Kumari W/o. Pudota Vinayak Raja** R/o. 1-17-14, Ram Nagar Colony, Alwal, Secunderabad-500010 have lost the link document i.e., Original Sale deed bearing Document No.642 of 1983 in respect of Plot No.142 (H.No.5-98) admeasuring 288 Sq.Yards in Sy.No.593, Father Balaiah Nagar, Old Alwal, Malkajigiri Mandal, (erst while Ranga Reddy District), presently Medchal - Malkajigiri District, which was issued by Sub Registrar, Vallabh Nagar, while travelling from her house to Union Bank of India, Alwal branch on 15-02-2023.

I request the general public that if any person found the said original document may kindly hand over the same to me at my address or to my client at the address mentioned. I also warn in general that if anybody misuses the said original document, will be prosecuted as per law at their cost and the said transaction is not binding on my client.

**(B. Venkateshwara Reddy)**
**Advocate**
At Villa No.12, Golden Leaves Villa's, Sahadev Singh Nagar, Near Jaipuri Colony, Nagole, Hyderabad - 500 068.
**Phone: 9848098052**
Hyderabad. Date: 28-02-2023.

**IN THE COURT OF HON'BLE VII SENIOR CIVIL JUDGE CITY CIVIL CORT: AT: HYDERABAD**
**O.S. No. 1811 OF 2019**

Between:
**Indian Bank, Kalyan Nagar Branch, Hyderabad.** ...Plaintiff
AND
**M/s. Hy Design & others** ...Defendants

To
1. **M/s. Hy Design,** Rep. by its Proprietor **Mr. K. Brahmajee Rao,** S/o. Brahmam, R/o. Flat No.8, 2nd Floor, 3-6-179, 2nd Floor, Krupadham Apartments, West Marredpally, Secunderabad-500 026 ...D-1
2. **Smt. K. Annapurna,** W/o. K. Krishna Prasad, R/o. Plot No. 162, Flat No. 402, Marris Project-A Apartments, Moti Nagar, Borabanda, Hyderabad-500 018. ...D-2

Please take notice that the above named Plaintiff has filed the above suit for Recovery of **Rs.14,89,663/-** against you. The matter stands posted to **20-03-2023** for your appearance. If you fail to appear before the Hon'ble Court personally or through an Advocate on **21-02-2023 at 10.30 a.m.** the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
**T.V.K. MURTHY,**
**Advocate,**
#103, #16-11-765, Moosarambagh, Hyderabad
**Tel No. 98480 60700**

**IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM V ADDL. M.M. MEDCHAL MALKAJGIRI DIST, AT : L.B. NAGAR**
**O.S. No. 133 OF 2023**

Between:
1. **Garlapally Madhavi** W/o Late C. Rajeshwar
2. **C.Abhinandan** S/o Late C. Rajeshwar
3. **C. Arya Vardhan** S/o Late C. Rajeshwar ...Petitioner
AND
**All Concerned** ...Defendants

To
All Concerned
That the above mentioned case is filed petition under Order VII Rule 1, R/W Sec.26 of C.P.C. praying for declaring the plaintiffs as the Legal Heirs of Late C. Rajeshwar and successors of below scheduled property, any concerned person or persons claiming below scheduled property may present before the above court on 14.03.2023 at 10.30 am along with related documents or else this Hon'ble Court may take appropriate steps for further proceedings.

**SCHEDULE OF PROPERTY**
All that Flat No.503, in Fifth Floor, of "Vedagiri Apartment Complex", admeasuring 990 Sq.feet, of plinth area, bearing Premises Nos.8-48 & 8-49, being constructed on Plot Nos.7 & 4, Block-J, in Survey No.210, Situated at New Dilsukhnagar Colony, Kothapet Village, Uppal Mandal, R.R.District, and total premises Bounded by: North: 30' Wide Road, South: Plot Nos.5 &6J, East: Plot No.7 & 8J, West: Plot Nos.2.3 & 4-J, **Flat No.503, Fifth Floor, is Bounded by:** North: Open to Sky, South: Open to Sky, East: Open to Sky, West: Entrance Balcony & Corridor.

//BY COURT ORDER//
**S. VENKATESWARLU**
**Counsel for Plaintiff**
G-2, H.No.16-11-310/7, Ramana Sree Madhuvan Apartments, Malakpet, Hyderabad-500036. **Cell: 9885047889**

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client **DINESH KUMAR BIDLA,** S/o Run Singh Bidla had lost Original Link Registered Sale Deed, bearing Document No. 3976/2019 in respect of Plot No.11, admeasuring 158 sq.yds or 132.10 sq.mts in Sy.Nos.149, 149/A/1, situated at Badangpet Village, Balapur Mandal, Ranga Reddy District while he was travelling from Meerpet to Badangpet on his vehicle.

If any person or persons finds the said Original Link Registered Sale Deed, bearing Document No. 3976/2019 the same may be handed over to the undersigned as a law abiding citizen. Further, the above said original document shall not be abused or misused or otherwise utilized by unauthorized person. If any unauthorized person makes misuse of it, the same shall not bind my client.

Hence this Public Notice.

**Sd/- A.VENKAT RAMANA REDDY,**
**Advocate,**
Adithya Nagar, Gurramguda, Balapur Mandal.
**Phone: 9573846916**

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT AT: HAYATHNAGAR**
**O.S.NO.66 OF 2023**

**Between :**
Kolanu Nirmala & Others ...**Plaintiffs**
**AND**
The Tahasildar, Abdullapermet Mandal & Others ...**Defendants**

To
All concerned
Take Notice that the Plaintiffs have filed the above suit against the Tahasildar, Abdullapurmet Mandal and all concerned for Declaration to declare the Plaintiffs are the legal heirs of late. K.Lakshmaiah who is the absolute owner and possessor of below mentioned property. The above case is posted to 09.03.2023. Therefore the general public are hereby informed that if anybody having objections you may appear before the said court on 09.03.2023 at 10.30 A.M. either personally or through an advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

**SUIT SCHEDULE PROPERTY**
All that the open plot No.42, adm. 200 Sq.yards, in Sy.No.196, situated at Kuntloor Village, Abdullapurmet Mandal,(Previously Hayathnagar) Ranga Reddy District under pedda Amberpet Muncipality bounded by: **NORTH:** Plot No.59, **SOUTH:** 30' Wide Road, **EAST:** Plot No.43, **WEST:** 30' Wide Road.

By Order of the Court
**M/s.V.Narsimha Reddy,**
Advocate
H.No.4-12-89/5, Road No.6, Arunodaya Nagar Colony, Bhagyalatha Vanasthalipuram,RR.Dist.
**Cell:9866984353**
Counsel for the Plaintiffs.

**IN THE OF THE HON'BLE X ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT: AT HYDEREABAD**
**G.W.O.P.NO.7 OF 2023**

**Between :**
Thudi Sujatha W/o. Late T.Mahender, In the Matter of Minors:-
1. Thudi Harsha Vardhan, S/o. Late T.Mahender,
2. Thudi Yashwanth, S/o. Late T.Mahender,

Rep.by their mother:Thudi Sujatha ...**PETITIONERS**
**AND**
All Concerned ..**RESPONDENTS**

**TO**
All Concerned
Take the Notice that the petitioner herein filed the above G.W.O.P.No.7 of 2023 seeking permission to alienate the 2/3rd share of the said minors viz. Thudi Harsha Vardhan and Thudi Yeshwanth in the schedule property i.e. First Floor House bearing Municipal No.18-8-297/145/1, admeasuring 150 Square feet (ACC) along with Undivided Share in land admeasuring 50.00 Square Yards out of 100.00 Square Yards, Situated at Lalitha Bagh, Tanaji Nagar, Uppuguda, Hyderabad, T.S. The above G.W.O.P. is posted on 27.-3.2023. If any person or persons having any objection appear before the Hon'ble Court on 27.03.2023 at 11.30 a.m. sharp, failing which matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
**Sd/-VIKHAR AHMED**
Advocate
Office at Afreen Residency,16-2-138/2/A/1, Akbar Bagh, Malakpet, Hyderabad-036,
**Mobile No.9849692507**

# కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి: మల్‌రెడ్డి రంగారెడ్డి



జోడో యాత్ర కార్యక్రమంలో మల్‌రెడ్డి రంగారెడ్డి, నాయకులు

**హయత్‌నగర్, మార్చి 1 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకపాలనతో దేశాన్ని అప్పుల పాలు చేస్తున్నాయని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్ద అంబర్‌పేటమున్సిపాలిటీలో మంగళవారం రాత్రి హాత్‌సే హాత్ జోడో యాత్రను నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్రమోడి ఆదానీ, అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగిస్తూ వారి ఆస్తులను పెంచుతున్నారే తప్ప పేద, మధ్యతరగతి ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఇటు రాష్ట్రంలో కేసీఆర్ తన కుటుంబ ఆస్తులను లక్షల కోట్ల రూపాయలకు పెంచుకోవడానికి ధనార్జనే ధ్యేయంగా ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ఇక ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దళితుల భూములను ఆక్రమించుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారాన్ని పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రేషన్‌కార్డులు, ఫించన్లు కాకుండా కొత్తగా ఇచ్చినవి ఏమీ లేవన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజవర్గంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలనను అంతమొందించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్టీ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్‌ఛైర్‌పర్సన్ చామ సంపూర్ణా విజయశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు చల్లూరి మురళీధర్‌రెడ్డి, పసుల రాజేందర్, పండుగల జయశ్రీరాజు, శ్రీనివాస్‌గౌడ్, అనురాధ పాల్గొన్నారు.

## తుర్కయాంజాల్ చేరుకున్న ప్రగతి నివేదన యాత్ర

### 502 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న ప్రశాంత్‌రెడ్డి పాదయాత్ర



ప్రశాంత్‌రెడ్డి నిర్వహించిన ప్రగతి నివేదన యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మంచిరెడ్డి, కిషన్‌రెడ్డి తదితరులు

**తుర్కయాంజల్, మార్చి 1 ప్రభాతవార్త :** ప్రగతి నివేదన యాత్రలో భాగంగా 39వ రోజు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఔటర్‌రింగ్‌రోడ్డునుంచి ప్రారంభమైన పాదయాత్ర తుర్కయాంజల్ మున్సిపాలిటీలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా తుర్కయాంజాల్‌లో భారీ రోడ్‌షో నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రగతి నివేదన యాత్ర జనవరి 22న ప్రారంభమై 2మున్సిపాలిటీలు, 3మండలాలు, 38రోజులు, 68గ్రామాలు, 502కిలోమీటర్లు పాదయాత్ర పూర్తిచేసుకొని తుర్కయాంజల్ మున్సిపాలిటీకి రావటం జరిగిందన్నారు. ఈ రోజు మీ గ్రామానికి నేను ఓట్లు అడగడానికి రాలేదని, ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకొని తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కారించే విధంగా కృషి చేస్తామన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ నియోజకవర్గంలోని కోట్ల రూపాయలతో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తుర్కయాంజల్ మున్సిపల్ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, నాయకులు నోముల కృష్ణగౌడ్, వంగేటి లక్ష్మారెడ్డి, కొత్తకుర్మ సత్తయ్య, ఏర్పుల చంద్రయ్య, కృపేష్, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటీసీలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెలగూడ గాయత్రీనగర్‌లో బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్



సమావేశంలో ప్రసంగిస్తున్న కార్పొరేటర్ సబితారాజశేఖర్‌రెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 1 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 20వ డివిజన్ జిల్లెలగూడ గాయత్రీనగర్‌లో స్థానిక కార్పొరేటర్, శక్తి కేంద్రం ఇంఛార్జి మద్ది సబితా రాజశేఖర్‌రెడ్డి, బిజెపి నాయకుడు యెరెడ్ల అమర్‌నాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి ప్రజా సమస్యలు, పార్టీ అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో పెండ్యాల నర్సింహ, కీసర గోవర్ధన్‌రెడ్డి, కసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, సూల ప్రభాకర్, మద్ది రాజశేఖర్‌రెడ్డి, కోడూరు సోమేశ్వర్, బచ్చనమోని నర్సింహయాదవ్, పసునూరి బిక్షపతిచారి, ప్రసూనలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ మాజీ ఉప సర్పంచ్‌కు మంత్రి పరామర్శ

**సరూర్‌నగర్, మార్చి 1 ప్రభాతవార్త:** సతీ వియోగంలో ఉన్న మహేశ్వరం నియోజకవర్గంలోని వెంకటాపూర్ మాజీ ఉప సర్పంచ్ కుంట మల్లారెడ్డిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. మల్లాపూర్ గ్రామానికి విచ్చేసిన ఆమె మల్లారెడ్డి సతీమణి రాధమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లారెడ్డిని, ఇతర కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొర్ర జగన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పోరెడ్డి వెంకట్‌రెడ్డి, 14వ డివిజన్ బిఆర్ఎస్ ఇంఛార్జి జెనిగె శ్రీనివాస్ యాదవ్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు గుండోజు రఘునందనచారి, బిఆర్ఎస్ నాయకులు జెనిగె శ్రీనివాస్ యాదవ్, వంగేటి లక్ష్మారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ కుంట చెరువు పనుల పరిశీలన కార్పొరేటర్ శాంతి శేఖర్

**నాచారం, మార్చి 1 ప్రభాతవార్త:**నాచారం పటేల్‌కుంట చెరువు వద్ద రూ. 80లక్షల రూపాలయల వ్యయంతో కొనసాగుతున్న సివరేజ్ డైవర్షన్ పనులను కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ శాంతి సాయిజన్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలంలోపూ పనులను పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచందర్, మంగోల్ శివకుమార్, కట్టబుచ్చన్న గౌడ్, రఫీక్,రాజు, శ్రీను, యూసుఫ్ తథితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, మార్చి 1 ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, ఎస్సీ మోర్చ నేషనల్ మీడియా ఇంఛార్జి ఎస్.కుమార్ పేర్కొన్నారు. డివిజన్‌లోని గడ్డిఅన్నారం హరిజనబస్తీలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తన మాటల గారడీతో ప్రజలను మభ్యపెడుతున్నారని, రానున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రధాని మోడి సారథ్యంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గౌర విజయ్‌కాంత్,సందడి సురేందర్‌రెడ్డి, రమేష్ రెడ్డి, కొప్పుల దినేష్, సామ తిరుమల్‌రెడ్డి, జక్క మోహన్ రెడ్డి, గౌర దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలి : నేరేడ్‌మెట్ సీఐ నరసింహ్మాస్వామి..

**నేరేడ్‌మెట్, మార్చి 1 ప్రభాతవార్త:** సైబర్ నేరాల బారిన పడకుండా యువత,విద్యార్థులు, ప్రజలు పూర్తిగా అవగాన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు పాటించాలని నేరేడ్‌మెట్ సీఐ నరసింహ్మాస్వామి పేర్కొన్నారు. బుధవారం నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈస్ట్ చంద్రగిరి కాలనీ నవభారత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైబర్ జాగ్రుక దివస్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఇతరులకు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లలో ఓటిపిలు చెప్పాలని ఫోన్‌ఫే, గూగుల్ పే, పెటియం, కేవైసిల పేరుతో మోసం చేస్తున్నారని తెలిపారు.

## ఎట్టకేలకు శ్రీరమణ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**సైదాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** హస్తినాపురం డివిజన్‌లోని శ్రీరమణ కాలనీలో దాదాపు మూడు నెలల క్రితం శంకుస్థాపనచేసిన బిటిరోడ్డు పనులు ఎట్టకేలకు బుధవారం ప్రారంభమయ్యాయి. రూ.48.50 లక్షల వ్యయంతో రాఘవేంద్ర హోటల్ ఎదురుగా ఉన్న టీ హోటల్ నుంచి బాలాజినగర్ వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. మూడు నెలల క్రితమే స్థానిక ప్రజా ప్రతినిధులు రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. బుధవారం పనులు చేపట్టడానికి జెసిబి రావడంతో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులే కొబ్బరి కాయలు కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు.

## లయోల స్కూల్లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



తయారు చేసిన ప్రాజెక్టు నమూనాలతో విద్యార్థులు

**వనస్థలిపురం, మార్చి 1 ప్రభాతవార్త :** వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చునని లయోల విద్యా సంస్థల ఛైర్మన్ రంగినేని వెంకట్‌రావు పేర్కొన్నారు. వనస్థలిపురంలోని లయోల పాఠశాలలో విద్యా వైజ్ఞానికప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వెంకట్‌రావు మాట్లాడుతూ చిన్ననాటినుండే విద్యార్థులు తాము ఎంచుకుని రంగాలలో కృషి చేస్తే అనుకున్నది సాధిస్తారన్నారు. ఈ అనంతరం విద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరిశీలించారు. నమూనాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ప్రాజెక్టులు, మానవ శరీర నిర్మాణాలు తదితర అంశాలు విద్యార్థుల ప్రతిభను చాటి చెప్పాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ కోసం ప్రాణాలర్పించిన వారికి నివాళి



మాదిగ అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేశపాగ రామ్‌చందర్, నాయకులు..

**నేరేడ్‌మెట్ మార్చి 1 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి ప్రాణాలను పణంగా పెట్టారని ఎ ంఎస్‌పి మేడ్చెల్ జిల్లా ఇన్‌చార్జి కేశపాగ రామ్‌చందర్ పేర్కొన్నారు. బుధవారం నేరేడ్‌మెట్ చౌరస్తాలో మాదిగ అమరవీరుల స్థూపంవద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అమరవీరులకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 28సంవత్సరాల నుండి మాదగ ప్రజలు అనేక పోరాటాలు చేస్తూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వర్గీకరణపోరాటంలో ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని బీజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు గడుస్తున్న చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అశోక్,స్వామి, శంకర్, పరమేష్, శ్రీనివాస్, ఎల్లయ్య, రామ్ చందర్, వినయ్, శివకుమార్, ఇస్తారి, శంకర్, నర్సింహ్మా, గిరిబాబు, కనకరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆత్మబంధువు సీఎం రిలీఫ్‌ఫండ్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, మార్చి 1 ప్రభాతవార్త :** నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆత్మబంధువు అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన హారిక నరాల సంబంధితవ్యాధితో బాధపడుతూ ఆసుపత్రి పాలయ్యింది. ఆమె భర్త నాగరాజు ఎమ్మెల్యేను సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరి చేయించిన రూ.2.50లక్షల చెక్కును బుధవారం నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి దోహదపడుతుందన్నారు. పేదప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్యసేవలను పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్‌గౌడ్, డివిజన్ సోషల్ మీడియా అధ్యక్షులు ఇటికల యాదగిరి, నాయకుడు జోగు నగేష్ పాల్గొన్నారు.

## మెరుగైన పాలన ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడమే లక్ష్యం : శ్రీలతశోభన్‌రెడ్డి



మొక్కలు నాటుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

**తార్నాక, మార్చి 1 ప్రభాతవార్త:** మెరుగైన పాలన ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్లుతున్నామని నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి,బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి పేర్కొన్నారు. తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో వారు పర్యావరణ పరిక్షణలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడుతూ తమకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు సంపూర్ణ మద్దతుతెలుపుతున్నామన్నారు. మహానగరం విశ్వనగరంగా రూపుదిద్దుకుంటూ ఐటి పార్కులు, ఫ్లైఓవర్లు,పరిశ్రమలు ఏర్పాటు చేస్తుందని ప్రభుత్వం అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, తలసాని, డిప్యూటీ స్పీకర్ పద్మారావు, మేయర్ విజలక్ష్మి, ఎంతో మంది కార్పోరేటర్లు తమకు భర్డే విషెస్ చెప్పారని వారు పేర్కొన్నారు.

## మోడీ నాయకత్వంలోనే అభివృద్ధి: శ్రీవాణి



సమావేశంలో మాట్లాడుతున్న ఆకుల శ్రీవాణి

**ఎల్.బి.నగర్, మార్చి 1 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ కుమార్ పేర్కొన్నారు. ప్రజాగోస బిజెపి భరోసాలో భాగంగా సరూర్‌నగర్ చౌడివద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కుటుంబపాలనను అంతమొందించేందుకు బిజెపి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమానికి బేగంబజార్ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, జాజుల ప్రవీణ్‌గౌడ్, ఆకుల అంజన్, సురేష్, ఆకుల అఖిల్, బూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి అనూహ్య స్పందన



రోహిన్‌రెడ్డితో కలిసి జోడో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెకొలేకార్

**మలక్‌పేట, మార్చి 1 ప్రభాతవార్త :** హాత్‌సే హాత్ జోడో కార్యక్రమానికి ప్రజలనుండి అనూహ్యస్పందన వస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకొలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఖైరతాబాద్, నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల జోడో యాత్ర ఇంఛార్జిగా నియమితులైన చెకొలేకార్ శ్రీనివాస్ ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డితో కలిసి జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, వివేకానంద్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి కరపత్రాల పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, అన్నివర్గాల సంక్షేమంకోసం పార్టీ కృషి చేస్తుందన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



వెంకటేశ్వర కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ సుజాతనాయక్

**సైదాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** మార్నింగ్ వాక్‌లో భాగంగా హస్తినాపురం డివిజన్ వెంకటేశ్వర కాలనీ ఫేజ్-1లో కార్పొరేటర్ సుజాతనాయక్ పర్యటించి సమస్యలు పరిశీలించారు. వరదనీటి కాలువ నిర్మాణం చేపట్టాలని, కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించాలని, స్థానికంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బీరం అమరేందర్‌రెడ్డి కార్పొరేటర్‌ను ఈ సందర్భంగా కోరారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ తగిన ప్రతిపాదనలు సిద్దంచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కోటేష్, రాములు, వెంకటనారాయణ, రవీంద్రచారి, జంగయ్య, లక్ష్మయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే బేతికి స్వల్ప గాయాలు



రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన ఎమ్మెల్యే బేతికి ప్రాథమిక చికిత్స అందిస్తున్న నేతలు

**ఉప్పల్, మార్చి 1 ప్రభాతవార్త :** ఉప్పల్‌ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి ప్రమాదం తప్పింది. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారిని దర్శించుకుని కీసరరింగ్‌రోడ్డుమీదుగా కుషాయిగూడకు వెళ్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి కారుకు కీసర రింగ్‌రోడ్డు వద్ద కుక్కలు అడ్డు రావడంతో డ్రైవర్ సడన్ బ్రేక్ వేశారు. దీంతో ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొని ఆగిపోయింది. దీంతో వెనుకకారులోని ఎమ్మెల్యే వాహనంలో ఉన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి స్వల్పంగా గాయాలైనట్లు తెలిపారు. అయితే తాను సురక్షితంగా ఉన్నానని, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి వెంట టిఆర్ఎస్ నేత వెంకటేశ్వరరెడ్డి, గడ్డం సుధాకర్, గరిక సుధాకర్, లేతాకుల రఘుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## బీరప్పగడ్డలో కొత్త డ్రైనేజీ పనులు



డ్రైనేజీ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్

**ఉప్పల్, మార్చి 1 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ బీరప్పగడ్డలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను బుధవారం కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిలుకానగ్ డివిజన్‌లో గతంలో నిర్మించిన డ్రైనేజీ పైప్‌లైన్లు సరిపోవడం లేదని, శిధిలావస్థలో ఉందని, పెద్ద కెపాసిటితో పైప్‌లైన్‌వేసి సిసి రోడ్డు నిర్మిస్తున్నామని తెలిపారు. స్థానికుల వినతి మేరకు కొత్త డ్రైనేజీ పనులు చేపడుతున్నామన్నారు. డివిజన్ సమగ్రాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తుందన్నారు. చిలుకానగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కొక్కొండ జగన్, బాలు, శ్యామ్, శివ, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## మూడేళ్ల నాటి గొడవపై సయోధ్య

**సైదాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** గత మూడు సంవత్సరాల క్రితం లింగోజిగూడ డివిజన్ కామేశ్వర్‌రావు కాలనీకి చెందిన సుభాష్‌కు స్థానికులకు మధ్య జరిగిన గొడవలో నమోదైన అన్ని కేసుల విషయంలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, బస్తీ పెద్దల సమక్షంలో సమక్షంలో ఇరు వర్గాలు సయోధ్యను కుదుర్చుకున్నారు. 2019లో జరిగిన గొడవకు సంబంధించి మొత్తం 5 కేసులు నమోదై ఉన్నాయి. స్థానికులు, అడ్వకేట్ సుభాష్‌కు మధ్య జరిగిన చర్చల అనంతరం ఇరువర్గాలు రాజీ కుదుర్చుకుంటున్నట్లుగా ప్రకటించారు. బస్తీ పెద్దల సమక్షంలో సయోధ్య పత్రం రాసుకున్నారు.

## ప్రీతి మృతికి కారకుడికి ఉరిశిక్ష వేయాలి: గుడ్ల శ్రీనివాస్

**సరూర్‌నగర్, మార్చి 1 ప్రభాతవార్త:** మెడికో ప్రీతి ఆత్మహత్యకు కారకుడైన నిందితునికి ఉరిశిక్ష వేయాలని మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ప్రీతి మృతికి బిఎస్‌పి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ చౌరస్తాలో నిందితుని దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ప్రీతి ఆత్మశాంతి కోసం కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి శ్రీకాంత్, భాగ్యరాజ్, ఇందుమతి, లక్ష్మీదాస్, గుడ్ల జ్ఞానేశ్వర్, కర్రె రాజ్‌కుమార్, కృష్ణ, అనిత, లలిత, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్సీ డ్రెస్సులతో ఆకట్టుకున్న కేంబ్రిడ్జి చిన్నారులు

**సైదాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** నిత్యం చదువులు, పరీక్షలు అంటూ విధ్యార్థులు వత్తిడికి గురికాకుండా ఉల్లాసంగా గడిపేలా విద్యాప్రణాళికలు రూపొందించుకోవాలని ప్రముఖ విద్యావేత్త, కేంబ్రిడ్జి విద్యాసంస్థల అధిపతి కె.శంతన్ కుమార్ అన్నారు. సైదాబాద్ డివిజన్ కరణ్‌బాగ్‌లోని కేంబ్రిడ్జి ఉన్నత పాఠశాలలో బుధవారం ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్‌ను నిర్వ హించారు. విద్యార్థులు పలురకాల దుస్తులు ధరించి సందడి చేశారు. పాశ్చాత్య, సాంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.ఝాన్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు : చింతల

**ఎల్.బి.నగర్, మార్చి 1 ప్రభాతవార్త :** దోమల నివారణ కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. బండ్లగూడ చెరువు దగ్గర కాలనీవాసులు దోమలతో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకోని జిహెచ్ఎంసి అధికారులతో కలసి డ్రోన్ ద్వారా దోమల మందును చెరువు చుట్టూ పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా ఎప్పటికప్పుడు దోమల నివారణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపకమీషనర్ మారుతిదివాకర్, అధికారులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు

**సైదాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగినచర్యలు తీసుకోవాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని జయానగర్‌లో పొంగిపొర్లుతున్న మురుగునీటిని పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో కలుషిత నీరు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## వరదనీటి కాలువ పనులు పరిశీలించిన లింగాల హరిగౌడ్

**సైదాబాద్, ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ గడ్డిఅన్నారంలోని పిల్లి గుడిసెల్లో వరనీటి కాలువ పనులను బిజెపి ఓబిసి మోర్చా మీడియాప్రతినిధి లింగాల హరిగౌడ్ బుధవారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను కోరారు.

## రాష్ట్రంలో స్కాములు తప్ప స్కీములు లేవు : సామ రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి

**సైదాబాద్, మార్చి 1 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని బిజెపి అధికార ప్రతినిధి విఠల్ అన్నారు. రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో బ్యాంక్ కాలనీలో ఏర్పాటు చేసిన శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన విఠల్ మాట్లాడుతూ మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణాను బిఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చిందన్నారు.స్కాములు తప్ప స్కీముల అమలు రాష్ట్రంలో లేదన్నారు. రాష్ట్రాభివృద్ధికోసం కేంద్రం ఇస్తున్న బడ్జెట్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం మింగేస్తుందని ఆయన విమర్శించారు. ఎల్‌బినగర్ నియోజకవర్గంలోని అనేక కాలనీలు నేటికి కనీస సదుపాయాలకు నోచుకోలేదని సామ రంగారెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక కోసమే జి.ఓ 118 తీసుకువచ్చారని, డబుల్ బెడ్ రూం ఇండ్లవిషయంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను వంచిం చిందన్నారు. జిఓ 58,59ల ద్వారా ఖజానాను నింపుకోవాల న్న దుర్మార్గపు ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విజయ్ భాస్కర్, వీరేశంగుప్తా, మల్కాజ్‌గిరి కుమార్, కాకి గంగాధర్‌గౌడ్, కృష్ణంరాజు, శ్రీనివాస్, హరిప్రసాద్, కిరణ్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్మాస్‌గూడలో కంటి వెలుగు



కంటివెలుగులో మందులను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, మార్చి 1 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 24వడివిజన్ అల్మాస్‌గూడవైఎస్ఆర్ పార్కు సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం స్థానిక కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి కంటి వైద్య పరీక్షలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, వివిధ వార్డుల కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకులు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు గంటా శ్రీనివాస్, రాములు, చారి, రవీంద్ర, ప్రదీప్, యాదయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాట సింగారం మార్కెట్‌లో మామిడి విక్రయాలకు ఏర్పాటు



మామిడి పండ్లను పరిశీలిస్తున్న మార్కెట్ అధికారులు

**అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 1 ప్రభాతవార్త :** రాబోయే మామిడి పంట రైతులకోసం గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం 12.18ఎకరాలలో మామిడి విక్రయాలకోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసామని రైతులు వినియోగించుకొని మంచి ధరలు పొందాలని మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు ఆర్.లక్ష్మణుడు పేర్కొన్నారు. అదే విధంగా మార్కెట్ యార్డులో కమిషన్‌దారులు, రైతులు, ఖరీదుదారుల సౌకర్యార్థం బ్యాంక్ బరోడా బాట సింగారం బ్రాంచ్ ప్రారంభించిన అనంతరం సిజిఎం మన్మోహన్‌గుప్త బ్యాంకు సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిజడ్ఎం రాజశేఖర్, గోవింద్, సుధాకర్, టివివిఎస్ శర్మ, యశ్వంత్, లాజిస్టిక్ పార్క్ ఎండి మహేష్‌గుప్త, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి చిలుక నర్సింహ్మారెడ్డి, డిఇ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు పిఆర్‌సిని అమలు చేయాలి : రామకృష్ణనంద్



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు

**మలక్‌పేట, మార్చి 1 ప్రభాతవార్త :** విద్యుత్ ఉద్యోగులకు పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సౌత్ రీజినల్‌వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణనంద్ ఆధ్వర్యంలో అస్మాన్‌ఘడ్ డివిజన్ విద్యుత్ కార్యాలయం వద్ద బుధవారం భోజన విరామ సమయంలో ఉద్యోగులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి ఆందోళన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు, సిబ్బందికి పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, ఆర్టీజన్లకు పర్సనల్ పే బేసిక్‌లో కలపాలని, మెడికల్ కార్డులను అన్‌లిమిటెడ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎడిఇలు రాజేంద్రరెడ్డి, వినోద్‌కుమార్, పాండ్యానాయక్, ఎఇలు వేణుగోపాల్‌రెడ్డి, ప్రీతి, సత్యనారాయణ, నాయకులు సురేష్, హలియానాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎండిసి నాలా పనులను ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, ఇతర నాయకులతో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్ (మల్కాజిగిరి, ప్రభాతవార్త)